అక్షరం ఆయుధం.. వార్తే మార్గం

తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

నిజం నిష్పంకోచం సమాజం కోసం 24/7 వార్తలు

సమగ్రం | సమ పం | ప్రజల కోసం.. ప్రజల పక్షం..

TRUTH | PEOPLE | PROGRESS

2026 సెప్టెంబర్ 13 ఆదివారం


## డిగ్రీ అర్హతతో.. ఢిల్లీ, సీఏపీఎఫ్ లో

# 1871 ఎస్సై పోస్టులు..




స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) 1871 సబ్ ఇన్‌స్పెక్టర్ (sı) ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఖాళీలను ఢిల్లీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (CAPF) అయిన బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీలో నింపనున్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన వారి నుంచి దరఖాస్తులను కోరుతుంది. సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలి.

### పోస్టుల వివరాలు

| క్రమ సంఖ్య | పోస్టు | ఖాళీలు |
|---|---|---|
| 1 | CAPF (బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ)లో ఎస్సై (GD) | 1320 |
| 2 | ఢిల్లీ పోలీస్ విభాగంలో ఎస్సై (ఎగ్జిక్యూటివ్) - పురుషులు | 205 |
| 3 | ఢిల్లీ పోలీస్ విభాగంలో ఎస్సై (ఎగ్జిక్యూటివ్) - మహిళలు | 112 |
| 4 | CAPF ఎస్సై (ఫైర్) - పురుషులు | 234 |
| | మొత్తం | 1,871 |

**అర్హతలు**
- గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీతో పాటు శారీరక ప్రామాణాలు ఉండాలి.
- CISF లో ఎస్సై (ఫైర్) పోస్టులకు సైన్స్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్) డిగ్రీ లేదా సంబంధిత ఇంజనీరింగ్‌లో మూడు ఏళ్ల డిప్లొమా ఉండాలి.
- ఢిల్లీ పోలీస్ ఎస్సై (పురుషులు) పోస్టులకు ఫిజికల్ టెస్ట్ టైమ్‌కు LMV (మోటార్ సైకల్, కారు) లైసెన్స్ ఉండాలి.

**వయసు**
- ఈ ఏడాది ఆగస్టు 1 నాటికి CAPF ఎస్సై (ఢిల్లీ పోలీస్)కు 20–25 ఏండ్ల మధ్య, CAPF (ఫైర్)కు 18–30 ఏండ్ల మధ్య ఉండాలి.
- ఓబీసీలకు 3, ఎస్సీ, ఎస్టీలకు 5 ఏండ్ల వయోపరిమితిలో సడలింపు.
- మహిళలు వారి వివాహిక స్థితి, కేటగిరిలను బట్టి 35–40 ఏండ్లలోపు.

**దరఖాస్తు ఫీజు**
- రూ. 100. ఎస్సీ, ఎస్టీ, మహిళలు, ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు ఫీజు లేదు.
- నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డులు, భీమ్, యూపీఐ ద్వారా చెల్లించవచ్చు.

**ఎంపిక**
- పేపర్-1, పేపర్-2 (CBT), PST, PET, DME, డాక్యుమెంట్ వెరిఫికేషన్.

**పేపర్-1**
- జనరల్ ఇంటెలిజెన్స్ & రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ & అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్ – 100 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్: 0.25.

**పేపర్-2**
- జి.ఐ & రీజనింగ్ 20, జి.కే 20, క్వాంట్ 20, ఇంగ్లీష్ 100 ప్రశ్నల చొప్పున మొత్తం 160 ప్రశ్నలు, 320 మార్కులు, సమయం: 2 గంటలు. నెగెటివ్ మార్కింగ్: 0.50.

**జీతం**
- రూ. 35,400 నుంచి రూ. 1,12,400 వరకు.

**చివరి తేదీ**
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 30, 2026లోగా దరఖాస్తు. వివరాలకు: https://ssc.gov.in

## యూపీఎస్సీలో

# 212 స్పెషలిస్ట్ ఉద్యోగాలు..

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) రిక్రూట్‌మెంట్ 2026లో భాగంగా 212 స్పెషలిస్ట్ పోస్టుల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనలో ఖాళీలైన పోస్టులను భర్తీ చేయనుంది. అర్హులు, అనుభవం ఉన్నవారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తు ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమయ్యింది. అక్టోబర్ 2 వరకు కొనసాగుతుంది.

### ఖాళీల వివరాలు

| క్రమ సంఖ్య | పోస్టు | ఖాళీలు |
|---|---|---|
| 1 | స్పెషలిస్ట్ గ్రేడ్-3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమి) | 4 |
| 2 | స్పెషలిస్ట్ గ్రేడ్-3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (జనరల్ మెడిసిన్) | 60 |
| 3 | అసిస్టెంట్ ఎడిటర్ | 2 |
| 4 | స్పెషలిస్ట్ గ్రేడ్-2 జూనియర్ స్కేల్ (అనస్థీషియాలజీ) | 1 |
| 5 | స్పెషలిస్ట్ గ్రేడ్-2 జూనియర్ స్కేల్ (పీడియాట్రిక్స్) | 1 |
| 6 | అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ | 140 |
| 7 | పబ్లిక్ లా ఆఫీసర్ / డిస్ట్రిక్ట్ లిటిగేషన్ ఆఫీసర్ / లా ఆఫీసర్ | 4 |
| | మొత్తం | 212 |

**భర్తీ చేసే విభాగాలు**

డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (NDMC), డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్, లా అండ్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ (లడక్) మొదలైన విభాగాలు.

**అర్హతలు** పోస్టును బట్టి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా, ఎంబీబీఎస్, ఎల్ఎల్‌బీ, పీహెచ్‌డీ. కనీసం 3 ఏండ్ల అనుభవం.

**వయసు** అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ) 40 (SC-45), జనరల్ మెడిసిన్ 40 (OBC-43, SC-45), అనస్థీషియాలజీ (ST-50), పీడియాట్రిక్స్ (EWS-45), అసిస్టెంట్ ఎడిటర్ 30 (SC-35), అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ 35 (OBC-38, SC/ST-40), పబ్లిక్/ డిస్ట్రిక్ట్ లా ఆఫీసర్ (ST-40). దివ్యాంగులకు 10 ఏండ్ల సడలింపు.

**దరఖాస్తు ఫీజు** రూ. 25, ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు లేదు

**ఎంపిక** ప్రధానంగా ఇంటర్వ్యూ. దరఖాస్తుల సంఖ్యను బట్టి రిక్రూట్‌మెంట్ టెస్ట్ (RT) నిర్వహిస్తారు.

**జీతం** పే లెవల్-8, 10, 11 (7వ CPC) ఆధారంగా.

**చివరి తేది**
దరఖాస్తు ప్రారంభం: సెప్టెంబర్ 12, 2026
చివరి తేదీ: అక్టోబర్ 2, 2026
యూటీ లడక్ పోస్టులకు: అక్టోబర్ 9, 2026
వివరాలకు: https://upsconline.nic.in



"దేశ సేవ ఒక ఉద్యోగం కాదు.. ఒక ఆత్మసంతృప్తి మార్గం"



ధైర్యం ఉన్న దారిలోనే భవిష్యత్తు ఉంటుంది..

ఉద్యోగం కోసం సిద్ధం అవ్వండి.. దేశం కోసం ముందడుగు వేయండి..